MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

# మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక






ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 361 | సోమవారం 15 డిసెంబర్ 2025 | పేజీలు : 4 | వెల : 3/-




## పొట్టిశ్రీరాములు యావత్ తెలుగు

# ప్రజల ఆస్తి

- పొట్టిశ్రీరాములు ఆత్మార్పణ దినాన్ని 'డే ఆఫ్ శాక్రిఫైస్'గా ప్రకటన
- అమరావతిలో 'స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైస్' నిర్మిస్తామన్న ముఖ్యమంత్రి
- గత ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో రాష్ట్రాన్ని అపహాస్యం చేసింది
- పశ్చిమ గోదావరి జిల్లా పెనుగొండ మండలం పేరు 'వాసవీ పెనుగొండ'గా మార్పు
- పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీలపై విపక్షాల విమర్శలను తిప్పికొట్టిన సీఎం

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**


తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టిశ్రీరాములు ఆత్మార్పణ దినాన్ని ఇకపై అధికారికంగా 'డే ఆఫ్ శాక్రిఫైస్' (త్యాగాల దినం)గా నిర్వహిస్తామని ముఖ్యమంత్రి చంద్రబా బు ప్రకటించారు. ఆయన త్యాగానికి గుర్తుగా రాజధాని అమరావతిలో 'స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైస్' నిర్మిస్తామని వెల్లడించారు. సోమవారం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన పొట్టిశ్రీరాములు ఆత్మార్పణ దినం కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా పొట్టిశ్రీరాములు కుటుంబ సభ్యులను శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. "బ్రిటిష్ వారిపై స్వాతంత్ర్యం కోసం, ఆ తర్వాత తెలుగు వారి ఆత్మగౌరవం కోసం పోరాడిన మహనీయుడు -

మిగతా3లో





## పొట్టి శ్రీరాములు ఆశయాలు ఆదర్శనీయం



**(అంకుశం, అమరావతి, డిసెంబర్ 15):** విజయవాడలోని పండిట్ నెహ్రూ ఆర్టీసీ హౌస్ లో సోమవారం అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు 73వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంస్థ వైస్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సిహెచ్ ద్వారకా తిరుమల రావు ముఖ్య అతిధిగా విచ్చేశారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పంచారు. సంస్థ డిప్యూటీ సి.పి.ఎం. (హెచ్.ఆర్.డి%డ% డబ్ల్యూ) పాణిచక్ర తేజ ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ అమరజీవి శ్రీ పొట్టీ శ్రీరాములు గురించి వివరించారు. అనంతరం సంస్థ ఎండీ ద్వారకా తిరుమల రావుఅట్లాడుతూ.. స్వాతంత్ర్య పోరాటంలో ఆంధ్ర రాష్ట్ర సాధనకు పొట్టి శ్రీరాములు ప్రాణాలు సైతం లెక్క చేయకుండా సావతంత్రయ పోరాటంలో మర్యు ఆంధ్ర రాష్ట్ర సాధనకై శ్రీ పొట్టీ శ్రీరాములు ప్రాణాలు సైతం లెక్క చేయకుండా ఆయన చేసిన త్యాగాలు విలువకట్టలేనివని అన్నారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె. ఎస్. బ్రహ్మమనంద రెడ్డి మాట్లాడుతూ సంస్థ పురోగతి కోసం మన

- మిగతా2లో

## ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఇంట్లో రాష్ట్ర మంత్రి నారా లోకేష్ మీటింగ్

**అంకుశం న్యూస్ అమరావతి డిసెంబర్ 15**



న్యూ ఢిల్లీలో సోమవారం మధ్యాహ్నం రాష్ట్ర ఐటీ శాఖ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ టీడీపీ పార్లమెంట్ సభ్యులతో నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి ఇంటిలో లంచ్ మీటింగ్ నిర్వహించారు. ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఆహ్వానం మేరకు ఢిల్లీలోని ఆమె ఇంటికి రాష్ట్ర మంత్రి నారా లోకేష్, కేంద్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ సానా సతీష్ బాబు అంబికా లక్ష్మీనారాయణ పార్థసారథి కేశినేని శివనాథ్ మాగంటి శ్రీనివాసులు రెడ్డి ఇతరతో పాటు టీడీపీ పార్లమెంటు సభ్యులు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఇంటికి రాగానే ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మంత్రి నారా లోకేష్ తో పాటు తోటి పార్లమెంట్ సభ్యులకు సాధర స్వాగతం పలికారు. ఢిల్లీలోని తన ఇంటిలో రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కు, నాతోటీ ఎంపీ లకు భోజనానికి ఆతిథ్యం ఇవ్వడం ఆనందంగా ఉందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చెప్పారు.



## భోగాపురంలో దేశంలోనే

# తొలి ఏవియేషన్ ఎడ్యుసిటీ

- రేపు ప్రాజెక్టుకు మంత్రి లోకేశ్ చేతుల మీదుగా శ్రీకారం
- విమానయాన, రక్షణ రంగాల్లో నైపుణ్యాల కొరత తీర్చడమే లక్ష్యం
- 160 ఎకరాల్లో జీఎంఆర్ మాన్సాస్ ఆధ్వర్యంలో నిర్మాణం
- అంతర్జాతీయ వర్సిటీలతో విద్యా, ఆవిష్కరణల హబ్‌గా రూపకల్పన



**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం కీలక ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టింది. దేశంలోనే తొలి ఏవియేషన్, ఏరోస్పేస్, డిఫెన్స్ ఎడ్యుకేషన్ సిటీని విజయనగరం జిల్లా భోగాపురంలో ఏర్పాటు చేయనుంది. 'జీఎంఆర్ మాన్సాస్ ఎడ్యుసిటీ' పేరుతో రానున్న ఈ ప్రాజెక్టును రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ రేపు విశాఖపట్నంలోని రాడిసన్ బ్లూ రిసార్ట్‌లో లాంఛనంగా ప్రారంభించనున్నారు. దేశంలో విమానయానం, ఏరోస్పేస్, రక్షణ రంగాలు శరవేగంగా

- మిగతా3లో

## మాట ఇచ్చారు.. పాఠశాలకు కంప్యూటర్లు ఇచ్చారు

### డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సొంత నిధులు ఖర్చు



**అంకుశం ప్రత్యేక ప్రతినిధి చిలకలూరిపేట**

శ్రీ శారద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మాట ప్రకారం లైబ్రరీ, 25 కంప్యూటర్లను డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సొంత నిధులతో అందజేశారు. డిసెంబర్ 5న చిలకలూరిపేట పట్టణంలోని శ్రీ శారద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టీచర్స్ పేరెంట్స్ మీటింగు ముఖ్య అతిథులుగా విచ్చేసిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ శారద ఉన్నత పాఠశాలకు విద్యార్థులు అడగడంతోనే లైబ్రరీ 25 కంప్యూటర్లను నా సొంత నిధులతో పంపిస్తానని తెలియజేసి మాట ప్రకారం పది రోజులకే లైబ్రరీ కావలసిన బుక్స్, 25 కంప్యూటర్లు పంపించి కూటమి ప్రభుత్వం యొక్క పనితీరును తెలియజేశారు. శారద జిల్లా

- మిగతా3లో

# జగన్‌కు దూరమవుతున్న ఫ్యామిలీలు



**విజయవాడ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచి మంచి పట్టున్న పొలిటికల్ ఫ్యామిలీలు జగన్ వెంట నడిచాయి. ముఖ్యంగా రాజశేఖర్ రెడ్డి తో ఉన్న అనుబంధం, ఆపై సామాజిక వర్గ ప్రభావంతో చాలామంది నేతలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు శ్రమించారు. ప్రధానంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో మేకపాటి రాజమోహన్ రెడ్డి, ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, కేతిరెడ్డి ఫ్యామిలీ.. వంటి సుదీర్ఘ రాజకీయ చరిత్ర ఉన్న కుటుంబాలు జగన్ వెంట నడిచాయి. అయితే పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ ఫ్యామిలీలకు ప్రాధాన్యత తగ్గింది. సజ్జల రామకృష్ణారెడ్డి, విజయసాయిరెడ్డి, వై వి సుబ్బారెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి లాంటి నేతలకు మాత్రమే జగన్మోహన్ రెడ్డి ప్రాధాన్యమిచ్చారు. ఆర్థికంగా కూడా చేయూతను అందించారు. అందుకే ఆది నుంచి జగన్ వెంట నడుస్తున్న ఫ్యామిలీలు దూరమైనట్టు కనిపిస్తోంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి పొలిటికల్ ఫ్యామిలీల అండ ఎక్కువ. శ్రీకాకుళం(నుంచి అనంతపురం వరకు కాంగ్రెస్ పార్టీలో ఒక వెలుగు వెలిగిన కుటుంబాలన్నీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నాయి. అయితే రాజశేఖర్ రెడ్డి మాదిరిగా జగన్ వద్ద వారికి అనుకున్నంత ప్రాధాన్యం లేదు. ఆ బాధతోనే చాలామంది ప్రత్యామ్నాయం లేక పార్టీలోనే కొనసాగుతూ సైలెంట్ గా ఉన్నారు. జగన్మోహన్ రెడ్డికి చెబితే వినరు.. తమ విషయంలో అస్సలు ప్రాధాన్యం ఇవ్వరు అన్న బాధ వారిలో ఉంది. ఆ కారణంతోనే సీనియర్ నేత ధర్మాన ప్రసాదరావు చాలా రోజులు పార్టీకి దూరంగా ఉండిపోయారు. ఫలితాలు వచ్చిన తర్వాత పూర్తిగా సైలెంట్ అయిన ఆయన ఇటీవల మళ్ళీ యాక్టివ్ అయ్యారు. జగన్మోహన్ రెడ్డి తీసుకునే నిర్ణయాలు, ఆయన వ్యవహార శైలి చాలామంది సీనియర్లకు రుచించడం లేదు. తాము జగన్మోహన్ రెడ్డి కోసం త్యాగం చేస్తే.. తమ త్యాగాలను అస్సలు పట్టించుకోవడం లేదన్న బాధ చాలామంది సీనియర్లలో ఉంది.నెల్లూరు జిల్లాకు చెందిన మేకపాటి రాజమోహన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి కి సమకాలీకుడు. అందుకే జగన్మోహన్ రెడ్డికి అండగా నిలవాలని భావించారు. తన ఫ్యామిలీతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాజమోహన్ రెడ్డితో పాటు ఆయన సోదరుడు చంద్రశేఖర్ రెడ్డి, కుమారులు గౌతంరెడ్డి, విక్రమ్ రెడ్డి అంతా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోసం గట్టిగానే పని చేశారు. అయితే గౌతమ్ రెడ్డి మరణం తర్వాత ఆ కుటుంబానికి క్రమేపి ప్రాధాన్యం తగ్గింది. రాజమోహన్ రెడ్డి సూచనలను జగన్మోహన్ రెడ్డి పట్టించుకోవడం మానేశారు. దీంతో ఆయన తీవ్ర మనస్థాపంతో ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది. పార్టీలో ఉండడం వేస్ట్ అన్నట్టు ఒక నిర్ణయానికి వచ్చినట్లు టాక్ నడుస్తోంది. తీవ్ర నిర్ణయం దిశగా అడుగులు వేస్తున్నట్లు సమాచారం.జగన్మోహన్ రెడ్డికి అత్యంత విధేయత కలిగిన కుటుంబం ఆళ్ళ కుటుంబం. స్వతహాగా పారిశ్రామికవేత్త అయిన ఆళ్ల అయోధ్య రామిరెడ్డిజగన్ వెంటే అడుగులు వేశారు. ఆయన సోదరుడు ఆళ్ళ రామకృష్ణారెడ్డి సైతం జగన్మోహన్ రెడ్డి కోసం, ఆయన నాయకత్వం బలపరిచేందుకు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చేందుకు ఆరాటపడ్డారు. ఎంతగానో కృషి చేశారు. అయితే వారి కృషికి తగ్గ గుర్తింపు ఇవ్వలేదు జగన్మోహన్ రెడ్డి. చివరకు మంగళగిరిలో ఆళ్ల రామకృష్ణారెడ్డికి టికెట్ కూడా ఇవ్వలేదు. దీంతో ప్రస్తుతం ఆ ఫ్యామిలీ అసంతృప్తితో ఉంది. ఆళ్ల అయోధ్య రామిరెడ్డి రాజ్యసభ పదవీకాలం జూన్ తో ముగియనుంది. ఆ కుటుంబం సైతం పార్టీని వీడేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది.

## పొట్టిశ్రీరాములు యావత్ తెలుగు ప్రజల ఆస్తి

-మొదటిపేజీ తరువాయి

పొట్టిశ్రీరాములు. పాలకుల వివక్షకు గురైన తెలుగు జాతికి ప్రత్యేక రాష్ట్రం కోసం 58 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించారు. ఆయన కృషితోనే 1953 అక్టోబరు 1న కర్నూలు రాజధానిగా ఆంధ్ర రాష్ట్రం, 1956 నవంబరు 1న ఆంధ్రప్రదేశ్ ఏర్పడ్డాయి. కొందరు ఈ తేదీలపై అనవసర రాజకీయం చేస్తున్నందునే, ఆయన ఆత్మార్పణ చేసిన రోజునే త్యాగాలకు గుర్తుగా నిర్వహించాలని నిర్ణయించాం" అని స్పష్టం చేశారు. పొట్టిశ్రీరాములు ఒక కులానికి చెందిన వ్యక్తి కాదని, యావత్ తెలుగు ప్రజల ఆస్తి, గుండె చప్పుడు అని కొనియాడారు. పొట్టిశ్రీరాములు స్ఫూర్తిని భావితరాలకు అందించేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందని చంద్రబాబు తెలిపారు. అమరావతిలో స్మృతి వనంతో పాటు, చెన్నైలో ఆయన తుదిశ్వాస విడిచిన భవనాన్ని, నెల్లూరులోని నివాసాన్ని మెమోరియల్స్‌గా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ఎన్టీఆర్ గతంలో తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టిశ్రీరాములు పేరు పెట్టారని, తాను కూడా నెల్లూరు జిల్లాకు పొట్టిశ్రీరాములు పేరు పెట్టానని గుర్తుచేశారు.

### మహా కుట్ర చేశారు

గత వైసీపీ ప్రభుత్వంపై చంద్రబాబు తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. "మూడు రాజధానుల పేరుతో మహా కుట్ర పన్నారు. అసలు రాజధానే లేకుండా చేసి ప్రపంచం ముందు రాష్ట్రాన్ని అపహాస్యం చేశారు. కనీసం రాజధాని పేరు చెప్పుకోలేని దుస్థితి కల్పించారు. కానీ ఇప్పుడు మన రాజధాని అమరావతి అని గర్వంగా చెప్పుకుంటున్నాం" అని అన్నారు. వ్యవసాయంతో పాటు పారిశ్రామిక అభివృద్ధికి కృషి చేస్తున్నామని, 18 నెలల్లోనే రూ.21 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామని తెలిపారు. పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీల ఏర్పాటుపై వస్తున్న విమర్శలను ఆయన తిప్పికొట్టారు. ఈ విధానం వల్లే రహదారులు, విమానాశ్రయాలు అభివృద్ధి చెందాయని, ఇది పార్లమెంటరీ కమిటీ కూడా సమర్థించిన ఉత్తమ విధానమని అన్నారు. కాలేజీలు ప్రభుత్వ అజమాయిషీలోనే ఉంటాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా పశ్చిమ గోదావరి జిల్లా పెనుగొండ మండలం పేరును 'వాసవీ పెనుగొండ'గా మారుస్తూ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించారు. దీంతో ఆర్యవైశ్య సంఘాల ప్రతినిధులు, మహిళలు ప్లకార్డులు ప్రదర్శించి ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. సంక్షేమం, అభివృద్ధికి సమాన ప్రాధాన్యమిస్తూ, తెలుగు జాతిని దేశంలోనే అగ్రస్థానంలో నిలపడమే ఎన్డీఏ కూటమి లక్ష్యమని చంద్రబాబు పునరుద్ఘాటించారు.

# 6 వందలకోట్లతో బెజవాడ రైల్వేస్టేషన్ అభివృద్ధి



**విజయవాడ :** అమరావతి రాజధానికి దీటుగా విజయవాడ రైల్వే స్టేషన్ ను పిపిపి మోడ్ లో అభివృద్ధి చేయడానికి రైల్వే శాఖ సంసిద్ధమైంది. ఇప్పటికే ప్రతిపాదనలపై ఒక నిర్ణయానికి వచ్చినట్టు సమాచారం. పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ ద్వారా రైల్వే స్టేషన్ అభివృద్ధి చేయడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. సెంట్రల్ గవర్నమెంట్ 661.11 కోట్ల రూపాయల నిధులు కూడా మంజూరు చేయడంతో రైల్వే యంత్రాంగం ఈ ప్రతిపాదనలకు శ్రీకారం చుట్టింది.మహారాష్ట్ర, హిమాచల్ ప్రదేశ్ వంటి తరహాలో అమరావతి రాజధానికి అతి సమీపంలోని విజయవాడ రైల్వే స్టేషన్ ను అభివృద్ధి చేసేందుకు ఎన్డీఏ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ప్రతిపాదనలు రూపొందించారు. రైల్వే స్టేషన్ అభివృద్ధికి కావాల్సిన బ్లూ ప్రింట్ ను కూడా తయారు చేశారు. విజయవాడ రైల్వే స్టేషన్ ప్రాంతంలో 83.367 చదరపు మీటర్లుగా నిర్ణయించుకోగా వ్యాపార లావాదేవీలకు, స్టాల్స్, హోటల్ లాంటివి దగ్గర నుంచి రైల్వే కోటర్స్, స్టేషన్ కార్యాలయం వరకు 81.948 చదరపు మీటర్లలో అభివృద్ధి చేయనున్నారు. బెజవాడ రైల్వే స్టేషన్ ను విజయవాడ నగరానికి ఆకర్షణీయంగా నిలిచే విధంగా తూర్పు, పడమర వైపు ప్రాంతాలను అభివృద్ధి చేయనున్నారు.తూర్పు ముఖద్వారం వైపు పార్లమెంటు ముఖద్వారానికి ధీటుగా సూపర్ లుక్‌తో ఆకట్టుకునే విధంగా నమూనాలను ఇప్పటికే తయారు చేశారు. అలాగే పడమర వైపు వన్ టౌన్ ప్రాంతమంతా కూడా వ్యాపారాలకు ప్రసిద్ధి. ఆ ప్రాంతంలో రైల్వే స్టేషన్ లో సైతం వివిధ వ్యాపారులకు అనుకూలంగా ఉండే విధంగా భవనాలను నిర్మిస్తున్నారు. ఇందులో రెండు మూడు అంతస్తులు వ్యాపారులకు అనుకూలంగా నిర్మించడానికి రంగం సిద్ధం చేశారు. ప్రస్తుతం విజయవాడ రైల్వే స్టేషన్ లో మూడు ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు ప్రయాణికులకు అందుబాటులో ఉన్నాయి. అయితే పెరిగిన రైళ్లకు తోడు ప్రయాణికుల సంఖ్య అత్యధికంగా పెరిగింది. దీంతో బడ్జెట్ను కూడా కేటాయించారు.ఇదిలా ఉండగా రైల్వే స్టేషన్ కు తూర్పు వైపు బయట ఉన్న సిటీ బస్టాండ్, స్కూటర్ పార్కింగ్ దగ్గర నుంచి టవర్ క్లాక్ ప్రాంతమంతా కూడా ఈ అభివృద్ధిలో మార్పులు చోటుచేసుకుని ఉన్నాయి. ఈ ప్రాంతం దగ్గర్లో స్టేషన్ కు చెందిన 41.70 చదరపు మీటర్ల ప్రాంతంలో జి ప్లస్ టు భవనం నిర్మించనున్నారు. అలాగే పడమర వైపు జి ప్లస్ టు 6.647 చదరపు మీటర్ల పరిధిలో భవనాలను నిర్మించనున్నారు.ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వంతో రైల్వే అధికారులు చర్చలు జరిపారు. తూర్పు వైపు నిర్మించనున్న ముఖద్వారం కానీ జి ప్లస్ టు వంటి భవన నిర్మాణాలే కానీ అన్నిటికీ అనుకూలమైన ప్రదేశం ఉండగా పడమర వైపు గాంధీ హిల్ కొండ ప్రాంతంలోని 100 మీటర్ల మేర ఇప్పటికే రైల్వే వెస్ట్ బుకింగ్ కార్యాలయం, టీటీల విశ్రాంతి భవనంతో పాటు ఆర్పీఎఫ్ విశ్రాంతి భవనాలు నిర్మించి ఉన్నాయి. రైల్వే స్టేషన్ నిర్మాణానికి ఇప్పటికే గాంధీ హెల్కొండ ప్రాంతంలో మరికొంత భాగం స్టేషన్ అభివృద్ధికి కేటాయించాలని ప్రతిపాదనలు రాష్ట్ర ప్రభుత్వంతో ఇప్పటికే చర్చలు జరిగినట్టు సమాచారం దీనికి ప్రభుత్వం సానుకూలం వ్యక్తం చేసినట్లు తెలుస్తుంది.

## సహకారం అందించండి

-మొదటిపేజీ తరువాయి

విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న పలు కీలక నిర్ణయాలను లోకేశ్ ఈ సందర్భంగా కేంద్ర మంత్రికి వివరించారు. ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థుల్లో పఠన, గణన నైపుణ్యాలు పెంచేందుకు 'గ్యారెంటీడ్ ఎఫ్ఎల్ఎన్' కార్యక్రమం, అభ్యసన సామర్థ్యాల కోసం క్లిక్కర్ ఆధారిత ఇంటరాక్టివ్ క్లాస్‌రూమ్‌లు ప్రవేశపెట్టామని తెలిపారు. విద్యార్థులకు రాజ్యాంగంపై అవగాహన కల్పించేందుకు 'ఆంధ్రప్రదేశ్ పాఠశాల శాసనసభ' పేరుతో మాక్ అసెంబ్లీ నిర్వహిస్తున్నామని, బాలల భారత రాజ్యాంగాన్ని పుస్తక రూపంలో తీసుకొచ్చామని వివరించారు. దేశంలోనే తొలిసారిగా కడపలో ఏర్పాటు చేసిన సెంట్రల్ స్మార్ట్ కిచెన్ గురించి కూడా ప్రస్తావించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమాలను కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అభినందించారు. అనంతరం, రాష్ట్రానికి కేంద్రం నుంచి అందాల్సిన సహకారంపై మంత్రి లోకేశ్ పలు విజ్ఞప్తులు చేశారు. రాష్ట్రానికి ప్రతిపాదించిన 11 జవహర్ నవోదయ విద్యాలయాలను వెంటనే మంజూరు చేయాలని కోరారు. అలాగే, ఇప్పటికే కేటాయించిన 12 కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటును వేగవంతం చేయాలన్నారు. సమగ్ర శిక్ష సంస్కరణల్లో భాగంగా స్టార్స్ ప్రాజెక్ట్ కింద రాష్ట్రానికి రూ.4,400 కోట్ల ఆర్థిక సాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి ప్రతిపాదించిన రూ.1,270 కోట్ల అదనపు నిధులకు ఆమోదం తెలపాలని, పీఎం పోషణ్ పథకం కింద పైలట్ ప్రాజెక్టుగా 155 స్మార్ట్ కిచెన్ల ఏర్పాటుకు అనుమతించాలని కోరారు. ఈ సందర్భంగా, గుంటూరు జిల్లా చినకాకానిలో కేంద్ర ప్రభుత్వ సహకారంతో అభివృద్ధి చేసిన మోడల్ ఆటిజం సపోర్ట్ సెంటర్‌ను ప్రారంభించాలని లోకేశ్.. కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను ఆహ్వానించారు.

## మాట ఇచ్చారు.. పాఠశాలకు కంప్యూటర్లు ఇచ్చారు

-మొదటిపేజీ తరువాయి



పరిషత్ ఉన్నత పాఠశాలలో మాజీమంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు, పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణ తేజ, పల్నాడు జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్ల, ఆర్డీవో మధులత, మండల విద్యా శాఖ అధికారులు తాహశీల్దార్, పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాఠశాల విద్యా కమిటీ అందరూ పాల్గొని ఉన్నత పాఠశాలలో లైబ్రరీ కంప్యూటర్ ల్యాబ్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులు మా కోసం ఇంత చేసిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారికి ధన్యవాదాలు అని తెలియజేశారు.

## భోగాపురంలో దేశంలోనే తొలి ఏవియేషన్ ఎడ్యుసిటీ..






-మొదటిపేజీ తరువాయి

అభివృద్ధి చెందుతున్నాయి. ఈ రంగాల మార్కెట్ విలువ 2034 నాటికి 57 బిలియన్ డాలర్లకు చేరుతుందని అంచనా. అయితే, ఈ వేగానికి తగ్గట్టుగా నైపుణ్యం కలిగిన మానవ వనరులు అందుబాటులో లేవు. దేశం ప్రస్తుతం పైలట్లు (12-15%), ఎయిర్‌క్రాఫ్ట్ మెయింటెనెన్స్ ఇంజనీర్లు, భద్రతా నిపుణుల కొరతను తీవ్రంగా ఎదుర్కొంటోంది. ఏటా కేవలం 8 వేల మంది ఏరోస్పేస్ ఇంజనీర్లు మాత్రమే పట్టభద్రులవుతున్నారు. ఇది మొత్తం ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లలో 0.5 శాతమే కావడం గమనార్హం. ఈ నైపుణ్యాల కొరతను అధిగమించే లక్ష్యంతో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలో 160 ఎకరాల విస్తీర్ణంలో ఈ ఎడ్యుసిటీని నిర్మించనున్నారు. ఇది ఏవియేషన్, ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాలకు అంకితమైన దేశంలోని మొట్టమొదటి సమీకృత విద్యా, ఆవిష్కరణల కేంద్రంగా (ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషన్ అండ్ ఇన్నోవేషన్ హబ్) నిలవనుంది. ఇందులో ప్రపంచ ప్రఖ్యాత యూనివర్సిటీల బ్రాంచ్ క్యాంపస్‌లు, పరిశోధన కేంద్రాలు, స్టార్టప్‌ల కోసం ఇంక్యుబేషన్ సదుపాయాలు ఏర్పాటు చేయనున్నారు. మేకిన్ ఇండియా, జాతీయ విద్యా విధానం వంటి లక్ష్యాలకు అనుగుణంగా ఈ ప్రాజెక్టును తీర్చిదిద్దనున్నారు. దీని ద్వారా ఆంధ్రప్రదేశ్‌తో పాటు యావత్ భారతదేశాన్ని ఏవియేషన్, ఏరోస్పేస్ విద్య, ఆవిష్కరణలలో ప్రపంచస్థాయి లీడర్ గా నిలబెట్టడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది.

# బాహుబలి రాకెట్ ప్రయోగానికి సిద్ధం



**నెల్లూరు :** ఇస్రో.. ఒకప్పుడు సైకిల్‌పై రాకెట్‌ను తీసుకెళ్లి ప్రయోగాలు చేపట్టింది. అంతరిక్ష ప్రయోగాల్లో దిగ్గజాలు అయిన రష్యా, చైనా , అమెరికా లాంటి దేశాలు మనల్ని అవహేళన చేసిన సందర్భాలు ఉన్నాయి. ఇపుడు అదే రష్యా, అమెరికా దేశాలకు ఇస్రో కీలక ఉపగ్రహాలను నింగిలోకి ప్రవేశ పెట్టే స్థాయికి చేరుకుంది.. ఐదేళ్ల క్రితం వరకు చిన్న చిన్న ఉపగ్రహాలను మాత్రమే ప్రయోగించే సామర్థ్యం ఉన్న ఇస్రో ఇపుడు అత్యంత భారీ ఉపగ్రహాలను సైతం అంతరిక్షంలోకి ప్రవేశపెట్టే లెవల్ ఉన్న రాకెట్‌ను తయారు చేసింది.. మరో నాలుగైదు రోజుల్లో ఈ మెగా బాహుబలి రాకెట్ ప్రయోగం జరగనుంది.భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో మరో కీలక ప్రయోగానికి సిద్దమైంది. తిరుపతి జిల్లా శ్రీహరికోట రాకెట్ ప్రయోగ కేంద్రం నుంచి బ్లూబర్డ్?6 ప్రయోగం జరగనుంది. ఈ ఉపగ్రహాన్ని ఒ.ఎం-03 ఓ6 అనే రాకెట్ ద్వారా అంతరిక్షంలోకి పంపనుంది బ్లూబర్డ్ శాటిలైట్. భారత్?అమెరికా సంయుక్తంగా ఈ ప్రయోగాన్ని చేపడుతున్నాయి. ఇస్రో రాకెట్ ప్రయోగ తేదీని ఇంకా అధికారికంగా వెల్లడించలేదు. ఈ నెల 15 నుంచి 20 లోపు ప్రయోగం జరగనుంది. ఎల్‌వీఎమ్-3, ఓ6 రాకెట్ ప్రయోగానికి చాలా ప్రత్యేకత ఉంది. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ వద్ద రెండు టన్నుల బరువున్న ఉపగ్రహాలను మాత్రమే నింగిలోకి ప్రవేశ పెట్టగలిగేది. అంతకంటే బరువైన ఉపగ్రహాలను కక్ష్యలోకి పంపాలంటే ఫ్రెంచ్, గయా, రష్యా లాంటి దేశాల సహకారంతో ఉపగ్రహాలను ప్రవేశపెట్టేది ఇస్రో.. ఇప్పుడు ఆ పరిస్థితులను అధిగమించింది.. ఒ.ఎం ? 03 సరికొత్త వాహక నౌకను తయారు చేసింది.. 4 టన్నుల బరువు ఉన్న ఉపగ్రహాలను సైతం నింగిలోకి తీసుకెళ్లే సామర్థ్యం కలిగిన రాకెట్‌ను తయారు చేసి సక్సెస్ చేసింది. ఈ రాకెట్‌ను బాహుబలి రాకెట్‌గా పిలిచేవారు.. ఇప్పుడు అంతకు మించి అన్నట్లు ఇంకా చెప్పాలంటే బాహుబలి 2 రాకెట్ అన్నట్లు ఒ.ఎం- 03 అప్‌గ్రేడ్ అయింది.. 6.5 టన్నుల బరువున్న అమెరికాకు చెందిన బ్లూ బర్డ్ ఉపగ్రహాన్ని నింగిలోకి ప్రవేశ పెట్టనుంది.. ప్రయోగ సమయాన్ని ఇస్రో అధికారికంగా ప్రకటించనుంది.టెక్సాస్ కేంద్రంగా పనిచేసే ం స్పేస్ మొబైల్ సంస్థ రూపొందించిన బ్లూబర్డ్ శ్రేణి ఉపగ్రహం ప్రపంచవ్యాప్తంగా నేరుగా మొబైల్ బ్రాడ్ బ్యాండ్ సేవలను మెరుగ్గా అందించేందుకు ఈ బ్లూ బర్డ్ శాటిలైట్‌ను రూపొందించారు. ఈ ఉపగ్రహం హై బ్యాండ్‌విడ్త్ నెట్వర్క్ అందించే సామర్థ్యం కలిగి ఉంటుంది. భూమిపై పనిచేస్తున్న మొబైల్ నెట్‌వర్క్ సేవలకు లైసెన్స్ స్పెక్ట్రమ్ ద్వారా అనుసంధానం చేసి.. సేవలను విస్తరించేలా ఈ వ్యవస్థ పని చేస్తుంది. అక్టోబరు 19న అమెరికా నుంచి బ్లూబర్డ్-6 ఉపగ్రహం శ్రీహరికోటకు చేరి అనుసంధాన పనులు, ఇంధన నింపుదల, తుది తనిఖీల పరిశీలనలు శాస్త్రవేత్తలు విజయవంతంగా పూర్తి చేశారు. ఇతర ఉపగ్రహాల కంటే మూడున్నర రెట్లు పెద్దదిగా, సుమారు పది రెట్లు అధిక డేటా సామర్థ్యంతో పనిచేయనుంది. ఇదే రాకెట్ ద్వారా భారత్ చేపట్టనున్న గగన్యాన్ ప్రాజెక్టు ద్వారా వ్యోమగాములను అంతరిక్షంలోకి తీసుకెళ్లనుంది ఇస్రో.

# పుట్టపర్తిలోకదం తొక్కిన వైయస్సార్సీపి శ్రేణులు





- మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు నిరసనగా కోటి సంతకాల కార్యక్రమం
- హాజరైన మాజీ మంత్రి ఉషా శ్రీ చరణ్ శ్రీధర్ రెడ్డి తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి

**అంకుశం న్యూస్ పుట్టపర్తి డిసెంబర్ 15 :**మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి పట్టణంలో మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్సార్సీపీ శ్రేణులు కదం తొక్కారుప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటికరుణకు వ్యతిరేకంగా చేపట్టిన ప్రజా ఉద్యమంబిబికోటి సంతకాల సేకరణలో భాగంగా కోటి సంతకాల సేకరణ పత్రాలను ఈనెల 18వ తేదీన రాష్ట్ర గవర్నర్ గారికి సమర్పిస్తున్న సందర్భంగా శ్రీ సత్యసాయి జిల్లాకి సంబంధించిన లక్షలాది సంతకాల పత్రాలను జిల్లాలోని వైసీపీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో భారీ వాహనాల ర్యాలీ నిర్వహించి సంతకాల పత్రాలను తరలింపు వాహనానికి జెండా ఊపి రాష్ట్ర కేంద్ర పార్టీ కార్యాలయానికి పంపిన శ్రీ సత్య సాయి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి ఉషశ్రీ చరణ్ రాప్తాడు మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గం సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి పుట్టపర్తి సమన్వయకర్త దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ,ధర్మవరం సమన్వయకర్త కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సోదరుడు కేతిరెడ్డి కృష్ణారెడ్డి , హిందూపురం పార్లమెంట్ అబ్జర్వర్ రమేష్ రెడ్డి , మడకశిర సమన్వయకర్త ఈరలకప్ప , కదిరి సమన్వయకర్త మక్బూల్ , హిందూపురం సమన్వయకర్త దీపికా తదితరులు పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో మాజీమంత్రి ఉషాశ్రీ చరణ్ మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ..
ప్రజలు చేసిన ప్రతి సంతకం ప్రభుత్వానికి ఇచ్చే శక్తివంతమైన హెచ్చరిక అని పేర్కొన్నారు.. రాష్ట్ర ప్రజలంతా ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా, పార్టీలకు అతీతంగా ప్రజలంతా ఈ కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొని భారీ సంఖ్యలో సంతకాలు చేశారు.. జగనన్న గారు ప్రజల ఆరోగ్య హక్కు కోసం నిర్మాణం ప్రారంభించిన ప్రభుత్వం మెడికల్ కాలేజీ లను కమిషన్ల కోసం ప్రైవేటీకరణలోకి నెట్టేందుకు కూటమి ప్రభుత్వం కుట్ర చేస్తోందని, ఇది పేద ప్రజల మరియు విద్యార్థుల భవిష్యత్తుపై తీవ్రమైన దెబ్బ అని ఆగ్రహం వ్యక్తం చేశారు..లిజగనన్న హయాంలో ఒకేసారి 17 మెడికల్ కాలేజీల నిర్మాణం మొదలయ్యి వాటిలో 7 పూర్తవ్వగా, ఐదు కాలేజీల్లో అడ్మిషన్లు జరగగా, మిగతా కాలేజీల పనులు వివిధ దశల్లో ఉన్నప్పటికీ ఇప్పుడు %ూూూ% పేరిట పది కొత్త కాలేజీలను ప్రైవేటు పరం చేయడం తీవ్ర అన్యాయమని ఆయన పేర్కొన్నారు..

# ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రాంతాల్లో హొమ్‌స్టేల అభివృద్ధికి నిధులు విడుదల కాలేదు

- కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షేకావత్ వెల్లడి
- హొమ్ స్టేల అభివృద్ధి పై పర్యాటక శాఖ మంత్రిత్వ శాఖను ప్రశ్నించిన ఎంపీ కేశినేని శివనాథ్

**అంకుశం ప్రతినిధి విజయవాడ డిసెంబర్ 15:** దేశవ్యాప్తంగా “గిరిజన ప్రాంతాల్లో హొమ్‌స్టేల అభివృద్ధి” పథకం కింద 17 రాష్ట్రాలు ,కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి హొమ్‌స్టేల అభివృద్ధి కోసం ప్రతిపాదనలు అందాయి. వాటిలో ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, మిజోరాం, ఉత్తరాఖండ్ మరియు లడఖ్ నుంచి వచ్చిన మొత్తం 5 ప్రతిపాదనలకు రూ.17.52 కోట్ల వ్యయంతో ఆమోదం లభించినప్పటికి నిధులు మాత్రం విడుదల కాలేదని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షేకావత్ వెల్లడించారు. లోక్ సభలో సోమవారం ఎంపీ కేశినేని శివనాథ్ హొమ్‌స్టేల అభివృద్ధి పై కేంద్ర పర్యాటక శాఖ మంత్రిత్వ శాఖను ప్రశ్నించగా, ఆ శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షేకావత్ లిఖిత పూర్వకంగా బదులిచ్చారు.



2025-26 ఆర్థిక సంవత్సరంలో ఈ పథకాన్ని ప్రధానమంత్రి జనజాతీయ ఉన్నత్త గ్రామ అభియాన్ (PM-JUGA) కింద, స్వదేశ్ దర్శన్ పథకానికి అనుబంధ పథకంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో పర్యాటక అవకాశాలను పెంపొందించి, గిరిజన కుటుంబాలకు ప్రత్యామ్నాయ జీవనోపాధి కల్పించాలనే లక్ష్యంతో కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ “గిరిజన ప్రాంతాల్లో హొమ్‌స్టేల అభివృద్ధి” పథకాన్న ప్రారంభించినట్లు తెలిపారు.
ఈ పథకం కింద గ్రామ సముదాయ అవసరాలకు రూ.5 లక్షల వరకు, ప్రతి కుటుంబానికి రెండు కొత్త గదుల నిర్మాణానికి రూ.5 లక్షల వరకు, గదుల పునరుద్ధరణకు రూ.3 లక్షల వరకు ఆర్థిక సహాయం అందించటం జరుగుతుందని స్పష్టం చేశారు.
అయితే, ఈ పథకం కింద ఇప్పటివరకు ఏ రాష్ట్రానికి కూడా నిధులు విడుదల కాలేదని, అందువల్ల ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్ర స్థాయిలో గానీ, జిల్లా స్థాయిలో గానీ నిధుల వినియోగం జరగలేదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. జిల్లా వారీగా హొమ్‌స్టేల సంఖ్య లేదా నిధుల కేటాయింపు వివరాలు ఇంకా ప్రకటించలేదని పేర్కొన్నారు.

# అంగన్వాడీల సమస్యలను పరిష్కరిస్తాం





- ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తాను
- అంగన్వాడీలకు సెల్ ఫోన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత
- 3మండలాల్లోని 187 మందికి సెల్ ఫోన్లు అందజేసిన ఎమ్మెల్యే
- 16 మంది మినీ వర్కర్లను మెయిన్ వర్కర్లుగా ఉన్నతీకరణ ధ్రువీకరణ పత్రాలు పంపిణీ
- 10వ తరగతి విద్యార్థులకు పరిటాల ట్రస్ట్ ద్వారా మోడల్ టెస్ట్ పేపర్లు అందజేత

**అంకుశం న్యూస్ అనంతపురం డిసెంబర్ 15:** రాష్ట్రంలోఅంగన్వాడీలు ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్తానని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తెలిపారు. రాప్తాడు ఎంపీడీఓ కార్యాలయంలో అంగన్వాడీ కార్యకర్తలకు, సూపర్వైజర్లకు సెల్ ఫోన్లు అందజేశారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో ఐసీడీఎస్ అధికారులు, అంగన్వాడీలు, టీడీపీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. రాప్తాడు, ఆత్మకూరు, అనంతపురం రూరల్ పరిధిలోని 179 మంది అంగన్వాడీలకు, 8మంది సూపర్వైజర్లకు సెల్ ఫోన్లు అందజేశారు. ఇదే కార్యక్రమంలో 15మంది గర్భిణీ స్త్రీలకు సీమంతాలు నిర్వహించారు. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. అలాగే బాల్య వివాహ నిర్మూలనకు 100 రోజుల జాతీయ ప్రచార కార్యక్రమ పోస్టర్ ను ఆవిష్కరించారు. అలాగే 16 మంది అంగన్వాడీ మినీ వర్కర్స్ కు మెయిన్ వర్కర్స్ గా ఉన్నతీకరణ అనుమతులు రాగా వారికి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీలు కొన్ని సమస్యలపై ఎమ్మెల్యే సునీతకు వినతి పత్రం అందజేసారు. అంగన్వాడి టీచర్లకు ప్రస్తుతం 11వేల 5వందల రూపాయలు జీతం ఇస్తున్నారని.. పెరిగిన ధరలకనుగుణంగా వేతనాలు పెంచాలని కోరారు. అలాగే తమకు మిగిలిన మహిళలతో సమానంగా ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలన్నారు. ప్రస్తుతం అంగన్వాడి వర్కర్లకు ఇచ్చిన సెల్ ఫోన్ లో కేవలం శాఖపరమైన యాప్స్ మాత్రమే కాకుండా అన్ని యాప్స్ ఓపెన్ అయ్యేవిధంగా చూడాలన్నారు. వీటిన్నింటినీ ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. అంగన్వాడీ వ్యవస్థ మరింత మెరుగ్గా పని చేసేందుకు ఈ సెల్ ఫోన్లు అందజేసినట్టు చెప్పారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు మెరుగైన సేవలను అందించడం, పిల్లల పోషణ, బరువు, ఎత్తు కొలతలు వంటి వాటిని నమోదు చేయడంతో పాటు ప్రతి రోజూ బాల సంజీవని, పోషణ్ ట్రాకర్, మాతృవందన యోజన.దితర యాప్ ల ఆధారంగా సౌకర్యవంతంగా విధులు నిర్వర్తించాలానే ఆలోచనతో వీటిని అందజేస్తున్నట్టు చెప్పారు. గత టీడీపీ ప్రభుత్వంలో అంగన్వాడీలతో పాటు ఉద్యోగులు ఎవరూ ఇబ్బందులు పడుకుండా ప్రభుత్వం పని చేసిందన్నారు. అప్పట్లో4వేల 500రూపాయలు ఉన్న వేతనాన్ని 11వేల 5వందలకు పెంచింది.. ముఖ్యమంత్రి చంద్రబాబేనని గుర్తు చేశారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక న్యాయమైన డిమాండ్ల కోసం ధర్నాలు చేస్తే.. వారిపై ఉక్కుపాదం మోపాలని చూశారన్నారు. కనీసం వారు టెంట్లు వేసుకునేందుకు అవకాశం లేకుండా తాగునీరు కూడా లేకుండా చేశారన్నారు. ఆ సమయంలో అంగన్వాడీలు భిక్షాటన చేసిన విషయాన్ని కూడా నేను మర్చిపోలేదన్నారు. మీకు ఆ రోజు ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ప్రస్తుతం మీ సమస్యల్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని హామి ఇచ్చారు. గ్రామాల్లో బాల్య వివాహాల జరగకుండా అడ్డుకోవాల్సిన బాధ్యత మీపై ఉందన్నారు. కన్నబిడ్డల కంటే ఎక్కువగా మీరు పిల్లల్ని చూసుకుంటున్నారని.. అయితే వారికి అందించే ఆహారం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. అంతకముందు రాప్తాడు మండలంలోని 9పాఠశాలల విద్యార్థులకు ఎస్.ఎస్.సి యుటిఎఫ్ మోడల్ టెస్ట్ పేపర్లను పంపిణీ చేశారు. పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్టు ద్వారా మొత్తం 377 మంది పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు యుటిఎఫ్ మోడల్ టెస్ట్ పేపర్లను పంపిణీ చేశారు. పదవ తరగతి పరీక్షల చక్కటి ప్రణాళిక ముందుకెళ్లాలని... ఉపాధ్యాయులు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు...

## అఖండ-2 సినిమా చూసిన పరిటాల కుటుంబం

- కుటుంబ సభ్యులతో కలిసి సినిమా వీక్షించిన పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్
- తెలుగు సినిమా చరిత్రలో ఇది ఒక మైలురాయిగా నిలిచిపోతుందన్న సునీత, శ్రీరామ్

**అంకుశం న్యూస్ అనంతపురం డిసెంబర్ 15:** అఖండ-2 సినిమాలో బాలకృష్ణ నటన చాలా అద్భుతంగా ఉందని, ఇది సినీ చరిత్రలోనే ఒక మైలురాయిగా నిలిచిపోతుందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. సోమవారం సాయంత్రం కుటుంబ సభ్యులతో కలిసి వారు అఖండ-2 సినిమా వీక్షించారు. అనంతపురం నగరంలోని శాంతి థియేటర్లో ఈ సినిమాని చూశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ మాట్లాడుతూ అభిమానుల అంచనాలకు మించి ఈ సినిమాను దర్శకుడు బోయపాటి తీశారన్నారు. అఖండ-1 కంటే ఇది భారీ విజయం సాధిస్తుందన్నారు. ఇందులో బాలకృష్ణ నట ఉగ్రరూపం ఎలా ఉంటుందో చూపించారన్నారు. సనాతన ధర్మాన్ని పరిరక్షించుకోవాల్సిన ఆవశ్యకతను కూడా ఈ సినిమాలో చాలా అద్భుతంగా చూపించారన్నారు. కుటుంబ సభ్యులతో కలిసి సినిమా చూడటం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ఇలాంటి నటన ఒక బాలకృష్ణకు మాత్రమే సొంతమని సునీత, శ్రీరామ్ అన్నారు.



## నో హెల్మెట్.. నో పెట్రోల్

- ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పక ధరించాలి
- ర్యాలీ ప్రారంభించిన కలెక్టర్, ఎస్పీలు




**(అంకుశం, తిరుపతి, డిసెంబర్ 15):**హెల్మెట్ ధరించిన కారణంగా రోడ్డు ప్రమాదాల నుండి వాహనదారులు తమ ప్రాణాలను రక్షించుకునే అవకాశం ఉంటుందని, ద్విచక్ర వాహనదారులు వాహనాలు నడిపే సమయంలో తప్పక హెల్మెట్ ధరించాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ పేర్కొన్నారు. సోమవారం తిరుపతి పట్టణంలోని జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ నుండి సుమారు 700 మందితో ఏర్పాటు చేసిన నో హెల్మెట్ నో పెట్రోల్ ర్యాలీని జిల్లా ఎస్పి ఎల్. సుబ్బారాయుడితో కలసి జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి సంవత్సరం రోడ్డు ప్రమాదాల కారణంగా సుమారు 500 మంది ద్విచక్ర వాహనదారులు మరణిస్తున్నారని, వీరిలో చాలా వరకు హెల్మెట్ లేకపోవడంతో తలకు బలమైన గాయాలై మరణించారన్నారు. హెల్మెట్ ధరించి ఉన్నట్లయితే వీరు ప్రాణాలతో ఉండే అవకాశం ఉండేదన్నారు. జిల్లా పోలీస్ శాఖ ద్వారా నో హెల్మెట్ - నో పెట్రోల్ ర్యాలీ నిర్వహించామన్నారు. ఇందులో భాగంగా నేటి నుండి జిల్లా వ్యాప్తంగా పెట్రోల్ బంక్ లో హెల్మెట్ లేనిదే ద్విచక్ర వాహనాలకు ఇవ్వడం ఉండదని తెలిపారు. రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. వాహనాలు నడిపే సమయంలో ద్విచక్ర వాహనదారులు భాధ్యతగా హెల్మెట్ ధరించాలని, వారు భాధ్యత విస్మరించినట్లైతే వారి ప్రాణాలు కాపాడుకోవడంలో భాగంగా ప్రభుత్వం నిర్బంధ చర్యలు చేపట్టవలసి ఉంటుందన్నారు. తిరుపతి పట్టణం అభివృద్ధి శరవేగంగా జరుగుతున్నదని, ఇటువంటి పట్టణాలలో చేపట్టే కార్యక్రమాలు భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు రూపొందించుటకు స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. జిల్లా ఎస్ పి మాట్లాడుతూ హెల్మెట్ లేని కారణంగా రోడ్డు ప్రమాదాలలో ద్విచక్ర వాహనదారులు ఎక్కువ శాతం మరణిస్తున్నారని, హెల్మెట్ ధరించి తమ ప్రాణాలను కాపాడుకుని తమ కుటుంబాలతో సురక్షితంగా ఉండాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యం అన్నారు. హెల్మెట్ ధరించని వారికి జరిమానా విధించడం తమ ధ్యేయం కాదని, ప్రజల భద్రత తమ భాధ్యత అని అన్నారు. హెల్మెట్ ధరించడం పై అవగాహన కల్పించడంలో భాగంగా నో హెల్మెట్ నో పెట్రోల్ ర్యాలీ నిర్వహించడం జరుగిందన్నారు. ద్విచక్ర వాహనాదారులు చిన్న ఆక్సిడెంట్ ల కూడా తలకు బలమైన గాయాల కారణంగా మరణిస్తున్నారన్నారు. ద్విచక్ర వాహనదారులు వాహనాలు నడిపే సమయంలో తప్పక హెల్మెట్ ధరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ర్యాలీలో ఏ ఎస్ పి లు రవి మనోహరాచారి, డి శ్రీనివాసరావు,నాగభూషణం, డీఎస్పీలు, సిఐలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టీటీడీ స్థానికాలయాల్లో యూపీఐ చెల్లింపులకు కియోస్క్ మిషన్లు, క్యూఆర్ కోడ్స్

- తిరుమల తరహాలో తిరుచానూరు, గోవిందరాజస్వామి ఆలయాల్లో భక్తుల నుండి అభిప్రాయ సేకరణ
- టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్




**అంకుశం న్యూస్ తిరుపతి డిసెంబర్ 15:** దేశవ్యాప్తం ఉన్న 60 టీటీడీ ఆలయాల్లో భక్తులు సులభతరంగా యూపీఐ పేమెంట్లు చేసేందుకు వీలుగా కియోస్క్ మిషన్లు, క్యూఆర్ కోడ్స్ ఏర్పాటు చేయాలని అధికారులను టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ ఆదేశించారు. తిరుపతిలోని టీటీడీ పరిపాలనా భవనంలో గల ఆయన కార్యాలయంలో సోమవారం ఉదయం ఈవో సీనియర్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెనుకబడిన ప్రాంతాల్లో టీటీడీ నిర్మించదలచిన ఐదువేల ఆలయాలకు గాను అవసరమైన రెండు, మూడు డిజైన్లు సిద్ధం చేయాలని సీఈని ఆదేశించారు. తద్వారా ఆయా ప్రాంతాల్లో ఆలయాల నిర్మాణ ప్రక్రియ వేగవంతమవుతుందని తెలిపారు. తిరుపతిలోని వినాయక నగర్ వద్ద ఉన్న టీటీడీ స్టాఫ్ క్వార్టర్స్ ఆధునీకరణ పనులను త్వరితగతిన చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని చీఫ్ ఇంజనీర్ ను ఆదేశించారు. ఆ ప్రాంతంలో సీసీ కెమెరాల ఏర్పాటు పనులను కూడా వేగవంతం చేయాలన్నారు. అదేవిధంగా కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన బిల్లుల విషయంలో ఎలాంటి జాప్యం లేకుండా చూడాలన్నారు. అప్పలాయగుంట ఆలయం వద్ద భక్తులకు సమాచారం తెలిసేలా సమాచార సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. శ్రీవారి ఆలయం లో ఉన్న కదిలే వంతెన మరమ్మతు పనులను వైకుంఠ ఏకాదశిలోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ముంబైలోని బాంద్రా ఆలయంలో జేఈవో, చీఫ్ ఇంజనీర్,సంబంధిత అధికారులతో క్షేత్రస్థాయి పరిశీలన చేసి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్థానికాలయాలకు నియమించిన ప్రత్యేక అధికారులు ఆయా ఆలయాల అభివృద్ధికి సంబంధిత అధికారుల తో సమన్వయం చేసుకుని సత్వర చర్యలు చేపట్టాల్సిందిగా ఆదేశించారు. తిరుమల తరహాలో తిరుచానూరు, తిరుపతి గోవిందరాజస్వామి ఆలయంలో కూడా టీటీడీ అందిస్తున్న సేవలపై భక్తుల నుండి అభిప్రాయ సేకరణ చేయాలని చెప్పారు.కర్ణాటకలోని బెలగావి లో ఆలయం నిర్మాణం ,బీహార్ లోని పాట్నాలో శ్రీవారి ఆలయ నిర్మాణానికి స్థలం కేటాయింపుపై ఆయా అధికారులతో సంప్రదించి ఆలయాల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలన్నారు. ధార్మిక ప్రచురణలకు సంబంధించి ఇదివరకే ముద్రించిన పుస్తకాల పంపిణీ విషయంలో తగు సూచనలు చేసేందుకు నిపుణుల కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా టీటీడీ ప్రచురణల్లో బాగా డిమాండ్ ఉన్న పుస్తకాలను పాఠకుల అభిరుచి మేరకు పునర్ ముద్రణకు తగు చర్యలు తీసుకోవాలని ఆయన జేఈవోకు సూచించారు. ఈ సమావేశంలో టీటీడీ జేఈవో వీరబ్రహ్మం, సీవీ & ఎస్వో మురళీకృష్ణ, ఎఫ్ఏ&సీఏఓ బాలాజీ, సీఈ సత్యనారాయణ, డిప్యూటీ సీఎఫ్ ఫణి కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## టీటీడీ సభ్యులు, మడకశిర శాసనసభ్యులు ఎమ్.ఎస్. రాజు ని కలిసిన ధర్మవరం చేనేత కార్మికులు



**అంకుశం న్యూస్ ధర్మవరం డిసెంబర్ 15:** ధర్మవరం చేనేత రంగంలో ?5000 మొదలుకొని ?5,00,000 దాకా విలువైన చీరలను తయారు చేయడం ఇక్కడి చేనేత కార్మికుల కళా నైపుణ్యతకు నిదర్శనం.. అత్యాధునిక డిజైన్లలో, నాణ్యతలో ధర్మవరం చేనేత ప్రపంచ ఖ్యాతి పొందింది.. ఇదే ఆంధ్రప్రదేశ్లో ఉన్న అతిపెద్ద హిందూధర్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం వారు TTD కి సంబంధించిన పట్టు వస్త్రాలను ఇంతటి కళాత్మకమైన ధర్మవరం చేనేత నుండి కాకుండా ఇతర రాష్ట్రాల నుండి పట్టు వస్త్రాలను కొనుగోలు చేయడం బాధాకరం. రాష్ట్రంలోని అన్ని దేవాలయాలలో ధర్మవరం పట్టు వస్త్రాలని వాడాలని ఇక్కడి చేనేత కార్మికులను ఆదుకోవాలని తమరు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని ఎమ్. ఎస్ రాజుగారికి వినతిని అందించడం జరిగింది.

# అర్జీలను పెండింగ్ లేకుండా పరిష్కరించాలి

- : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్





**అంకుశం న్యూస్ అనంతపురం, డిసెంబర్ 15 :**
- అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి అర్జీలను జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ స్వీకరించారు.
- జిల్లా కలెక్టర్ తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, ఎఫ్.ఎస్.ఓ జి.రామకృష్ణారెడ్డి, డిఆర్ఓ ఏ.మలోల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు మల్లికార్జున, ఆనంద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి 462 అర్జీలను స్వీకరించారు.
- ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను పెండింగ్ లేకుండా నాణ్యతగా పరిష్కరించాలని ఆదేశించారు. పిజిఆర్ఎస్ అర్జీలకు సంబంధించి బియాండ్ ఎస్ఎల్ఏలు పెండింగ్ ఉండడానికి వీలు లేదని, క్వాలిటీ చెక్ ఆడిట్, పోస్ట్ ఆడిట్ ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. పెండింగ్ ఆడిట్ కి సంబంధించి చాలా వరకు చేపట్టడం జరిగిందని, ఆడిట్ చేపట్టని వారికి ఆయా శాఖల ఉన్నతాధికారులు మెమోలు జారీ చేయాలన్నారు. అర్జీలు మళ్ళీ రాకుండా నాణ్యతగా పరిష్కరించడం అత్యంత ముఖ్యమైనదని, ఈ విషయమై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.
- ఈ కార్యక్రమంలో ఎస్డీసిలు రామ్మోహన్, తిప్పేనాయక్, జిల్లా సైనిక్ సంక్షేమ అధికారి తిమ్మప్ప, డిఐపిఆర్ఓ బాలకొండయ్య, సిపిఓ అశోక్ కుమార్, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, ఎల్డిఎం నరేష్ రెడ్డి, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ సురేష్, హార్టికల్చర్ డిడి ఉమాదేవి, ఎపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, డిఎండబ్ల్యుఓ రామసుబ్బారెడ్డి, పిఆర్ ఎస్ఈ సుబ్బరాయుడు, సివిల్ సప్లయ్ డిఎం రమేష్ రెడ్డి, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, ఎన్టీఆర్ వైద్య సేవ కోఆర్డినేటర్ గంగాధర్ రెడ్డి, సమగ్ర శిక్ష ఏపిసి శైలజ, కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్లు రియాజుద్దీన్, వసంతలత, యుగేశ్వరిదేవి, కలెక్టరేట్ ఏఓ అలెగ్జాండర్, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అనంతలో భారీ బైక్ ర్యాలీ







- కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినదించిన వైసీపీ శ్రేణులు
- వైసీపీ జిల్లా కార్యాలయం నుంచి బుక్కరాయసముద్రం వరకు ర్యాలీ
- కేంద్ర కార్యాలయానికి 4,55,840 సంతకాల ప్రతుల ప్రత్యేక వాహనం తరలింపు

**అంకుశం న్యూస్ అనంతపురం, డిసెంబర్ 15 :** ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటుకు ధారాదత్తం చేస్తున్న చంద్రబాబు సర్కారుకు వ్యతిరేకంగా 'అనంత' కదంతొక్కింది. వేలాది బైక్‌లతో నగరంలో ర్యాలీ నిర్వహించి కూటమి ప్రభుత్వానికి హెచ్చరిక జారీ చేసింది. వైఎస్ఆర్‌సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో నగరంలోని వైసీపీ జిల్లా కార్యాలయం వద్ద నుంచి ప్రారంభమైన బైక్ ర్యాలీ.. ఫ్లై ఓవర్, టవర్‌క్లాక్, సప్తగిరి సర్కిల్, పాతూరు మీదుగా బుక్కరాయసముద్రం వరకు కొనసాగింది. వైఎస్ఆర్‌సీపీ అనంతపురం పార్లమెంట్ పరిశీలకులు నరేష్‌రెడ్డి, ఎమ్మెల్సీలు వై.శివరామిరెడ్డి, మంగమ్మ, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ, నియోజకవర్గాల సమన్వయకర్తలు సాకే శైలజనాథ్, తలారి రంగయ్య, విశ్వేశ్వరరెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి, మెట్టు గోవిందరెడ్డి, గుంతకల్లు సమన్వయకర్త వై.వెంకట్రామిరెడ్డి తనయ నైరుతిరెడ్డి, జడ్పీ చైర్మన్ బోయగిరి జన్మ మేయర్ వసీం స్రవంతి రాగే పరశురాం విజయభాస్కర్ రెడ్డి మహాలక్ష్మి శ్రీనివాస్ నదీమ్ అహ్మద్ రిజ్వాన్ ఫయాజ్ చంద్ర సోమశేఖర్ రెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. రహదారి పొడవునా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్లకార్డులు ప్రదర్శిస్తూ హోరెత్తించారు. నగరమంతా వైసీపీ జెండాలు రెపరెపలాడాయి. పాతూరులో మహాత్మాగాంధీ విగ్రహం వద్ద నివాళి అర్పించారు. ఆ తర్వాత బుక్కరాయసముద్రం చేరుకున్నాక డాక్టర్ బీఆర్ అంబేద్కర్, డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలకు నాయకులు పూలమాల వేసి నివాళి అర్పించారు. ఆ తర్వాత అనంతపురం జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సేకరించిన 4,55,840 సంతకాల ప్రతులు ఉంచిన ప్రత్యేక వాహనాన్ని జెండా ఊపి తాడేపల్లిలోకి పార్టీ కేంద్ర కార్యాలయానికి తరలించారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు కూటమి ప్రభుత్వం తీరుపై మండిపడ్డారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన కోటి సంతకాల ప్రజా ఉద్యమానికి విశేష స్పందన వచ్చిందన్నారు. ప్రజల నుంచి వచ్చిన వ్యతిరేకతను చూసైనా చంద్రబాబు తన నిర్ణయాన్ని విరమించుకోవాలన్నారు. పేదలకు నాణ్యమైన వైద్య విద్య అందించాలన్న లక్ష్యంతో జిల్లాకో ప్రభుత్వ మెడికల్ కాలేజీని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏర్పాటు చేస్తే చంద్రబాబు వాటిని ప్రైవేట్‌పరం చేస్తూ తన బినామీలకు కట్టబెడుతున్నాడని మండిపడ్డారు. 2019 నాటికి రాష్ట్రంలో 11 మెడికల్ కాలేజీలు మాత్రమే ఉండేవని గుర్తు చేశారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అయ్యాక 26 జిల్లాలను ఏర్పాటు చేసి ప్రతి జిల్లాలో ఒక ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఉండాలన్న లక్ష్యంతో 17 మెడికల్ కళాశాలల నిర్మాణాలకు శ్రీకారం చుట్టారని తెలిపారు. వైసీపీ హయాంలోనే 7 కాలేజీలు పూర్తి చేశామని, మిగిలిన కళాశాలల నిర్మాణాలు సైతం 30 శాతం నుంచి 70 శాతం వరకు పూర్తయ్యాయని తెలిపారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక ప్రభుత్వ మెడికల్ కాలేజీలను పీపీపీ పేరుతో ప్రైవేటీకరణ చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో కోట్ల విలువైన ప్రభుత్వ ఆస్తులను తన బినామీలకు కట్టబెడుతున్నాడని అన్నారు. కూటమి ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకునే వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

## -డాక్టర్ జమ్రుద్దీన్ కు శ్రీసమ్మాన్ 2025 అవార్డు ప్రదానం

- అనంతపురం వైద్యుడికి జాతీయస్థాయిలో ఘన సత్కారం



మానవ హక్కులు, సామాజిక న్యాయ రంగాల్లో విశేష సేవలు అందిస్తున్న హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ (హెచ్.ఆర్.ఎస్.జె) సంస్థ ఆధ్వర్యంలో ఢిల్లీలో జరిగిన జాతీయ కార్యక్రమంలో అనంతపురానికి చెందిన ప్రముఖ హోమియో వైద్యులు డాక్టర్ జమ్రుద్దీన్ ఎండి (హోమియోపతి)కి రాష్ట్రీయ చికిత్స సేవ -శ్రీ సమ్మాన్ 2025 జాతీయ అవార్డు ప్రదానం చేశారు. నీటి ఆయోగ్ గుర్తింపు పొందిన (యూనిక్యూ ఐడి : బిఆర్/2019/0237566) మరియు ఐఎస్ఓ 9001 : 2015 సర్టిఫికేషన్ కలిగిన హెచ్.ఆర్.ఎస్.జె సంస్థ ఈ గౌరవాన్ని ప్రకటించింది. డిసెంబర్ 10,2025న ఢిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ మంత్రి జీవేష్ కుమార్ ఈ అవార్డును అందజేశారు. అనంతపురంలోని డాక్టర్ జమ్రుద్దీన్ హోమియోపతిక్ క్లినిక్ డైరెక్టర్గా డాక్టర్ జమ్రుద్దీన్ ఎన్నో ఏళ్లుగా రోగులకు నిబద్ధతతో సేవలందిస్తున్నారు. ఆయన వైద్య నైపుణ్యం, రోగులతో వ్యవహరించే మానవీయ దృక్పథం, చికిత్స ఫలితాలు ప్రశంసనీయం కావడంతో ఈ జాతీయ గౌరవానికి ఎంపికయ్యారు. రోగుల చికిత్సలో ఆయన నైపుణ్యం అసమాన్యం, అద్భుతమైన ఫలితాలు అందిస్తున్నాయంటూ అవార్డు ప్రస్తావనలో పేర్కొన్నారు. ఈ అవార్డు అందుకోవడం ద్వారా రాష్ట్ర, అనంతపురం జిల్లా హోమియో వైద్య రంగానికి జాతీయ స్థాయిలో గుర్తింపు లభించినట్లు పలువురు వైద్యులు,ప్రజాప్రతినిధులు అభినందనలు తెలిపారు. డాక్టర్ జమురుద్దీన్ కు గొప్ప గౌరవం దక్కడం పట్ల ఆయుష్ వైద్యులు పలువురు వైద్యులు ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## చట్టబద్ధ పరిష్కారం చూపించండి

- జిల్లా ఎస్పీపి. జగదీష్
- జిల్లా పోలీసు కార్యాలయం కు 96 పిటీషన్లు





**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం 15 :** అనంతపురం జిల్లాలో పోలీస్ శాఖ నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను చట్ట పరిధిలో వెంటనే పరిష్కారం చూపి పోలీస్ శాఖ ప్రతిష్టను పెంచాలని అనంతపురం జిల్లా ఎస్పీ పి జగదీష్ పోలీస్ అధికారులకు ఆదేశించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (PGRS)లోకి వచ్చే ప్రతి పిటీషన్‌ను విచారించి తక్షణమే పరిష్కారం చూపాలని పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ పి.జగదీష్ పోలీసులకు సూచించారుఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి 96 ఫిర్యాదులు స్వీకరించారు. ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి సమస్యలను లోతుగా అర్థం చేసుకుని, అక్కడికక్కడే సంబంధిత పోలీసు అధికారులతో ఎస్పీ జగదీష్ మాట్లాడారు. సమన్వయం చేసి చట్టపరంగా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. ఫిర్యాదుల్లో భార్యాభర్తల మధ్య వివాదాలు, కుటుంబ సమస్యలు, రస్తా వివాదాలు వంటి అంశాలు ప్రధానంగా ఉన్నాయి. ఈ కార్యక్రమంలో మహిళా డీఎస్పీ ఎస్. మహబూబ్ బాషా మరియు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## క్రికెట్ క్రీడాకారులకు టీషర్ట్స్ పంపిణీ చేసిన వస్త్ర వ్యాపార సంఘం అధ్యక్షుడు కోటి వెంకటేష్.



**అంకుశం న్యూస్ ధర్మవరం డిసెంబర్ 15:** పట్టణంలోని ఆర్డిటి క్రికెట్ క్రీడాకారులకు టీ షర్టులను వస్త్ర వ్యాపార సంఘం అధ్యక్షులు కె.వెంకటేష్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో సచిన్ టెండూల్కర్ ను ఆదర్శంగా తీసుకొని, ఆటలో మంచి ప్రావీణ్యం సంపాదించి, క్రమశిక్షణతో పేరు ప్రతిష్టలు సంపాదించుకొని, తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు శేషాద్రి రెడ్డి, ఉపాధ్యక్షులు గుండ్లపల్లి ధనుంజయ ,సలీం భాష ,మురళి ,పి ఆర్ టి ప్రసాద్ ,పి ఆర్ టి హరి, కోచ్ రాజశేఖర్ పాల్గొన్నారు.

## మాజీ కౌన్సిలర్ శ్రీ మతి జింకా నాగ సుబ్బమ్మ మృతి పట్ల బీజేపీ నేతల సంతాపం!



**అంకుశం న్యూస్ ధర్మవరం డిసెంబర్ 15:** ధర్మవరం పట్టణం మాజీ మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ మతి జింకా నాగ సుబ్బమ్మ (68) ప్రస్తుతం బీజేపీ పట్టణ అధ్యక్షులు జింకా చంద్ర శేఖర్ తల్లి మృతి పట్ల ధర్మవరం బీజేపీ నేతలు పలువురు ఆమె మృతి పట్ల విచారం వ్యక్తం చేస్తూ ఘనంగా నివాళులు అర్పించారు. సంతాపం తెలిపిన వారిలో మంత్రి సత్య కుమార్ బీజేపీ కార్యాలయం ఇంచార్జి కగ్గోలు హరీష్ బాబు గొట్లూరు చంద్ర,పలువురు చేనేత వర్గీయులు, బీజేపీ నాయకులు తదితరులు వున్నారు.

## భూగర్భ జలాలను విడిచి పడదాం -డ్వామా ఏపిడి సుధాకర్ రెడ్డి



**రాప్తాడు అంకుశం న్యూస్ డిసెంబర్ 15:** వర్షం నుంచి వచ్చే మీరు వృధా కాకుండా భూగర్భ జలాలను ఒడిసిపట్టి పెంపొందించుకుందామని జిల్లా నీటి యాజమాన్య సంస్థ అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ సుధాకర్ రెడ్డి సూచించారు. హంపాపురం గ్రామంలో వాటర్ షెడ్ పథకం మహోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా నూతన ఫారం పాండు తవ్వేందుకు భూమి పూజ కొత్త ఫారమ్ పాండ్ పనికి భూమి పూజ చేశారు, అదేవిధంగా నీళ్లతో ఉన్న ఫారమ్ పాండ్ కు జలహారతి ఇచ్చారు. అనంతరం జడ్పీ హై స్కూల్ ప్రాంగణంలో మొక్కలు నాటి నీరు పోశారు. నాటిన మొక్కలను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో పీఓ ఈశ్వరయ్య, వాటర్ షెడ్ చైర్మన్ యోగేంద్ర, ఫీల్డ్ అసిస్టెంట్ నంబూరి మధు, నంబూరి ప్రతాప్, నంబూరి నాగరాజు, టీడీపీ గ్రామ అధ్యక్షుడు మారుతీ తదితరులు పాల్గొన్నారు.


## ప్రభుత్వ స్థలం కబ్జాపై ఆర్డీవోకి వినతిపత్రం అందజేత !



**అంకుశం న్యూస్ ధర్మవరం డిసెంబర్ 15:** పట్టణం లోని మారుతి నగర్‌లో ప్రజల సామూహిక అవసరాల కోసం రిజర్వ్ చేయబడిన ప్రభుత్వ స్థలాన్ని లక్ష్మీపతి అనే వ్యక్తి అక్రమంగా ఆక్రమించిన విషయంపై ఏపీ ఎమ్మార్పీఎస్ కేశగాళ్ల వెంకటేష్ ఆధ్వర్యంలో బహుజన సమాజ్ పార్టీ ధర్మవరం ఇంచార్జి సాకే వినయ్ కుమార్ మద్దతుతో ధర్మవరం ఆర్డీవో కార్యాలయములో ఆర్డిఓ మహేష్ కు వినతిపత్రం సమర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ మారుతి నగర్ కాలనీవాసులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రజల కోసం కేటాయించిన స్థలాన్ని ఒక వ్యక్తి స్వంత ఆస్తిగా వాడుకోవడం అన్యాయమని నాయకులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఎలాంటి హక్కులు లేకుండా సంవత్సరాలుగా ఆక్రమణ కొనసాగుతున్నా ఎందుకు చర్యలు తీసుకోలేదని ఆర్డీవో ను నిలదీశారు. వెంటనే లక్ష్మీపతిపై చర్యలు తీసుకొని ఆక్రమించిన స్థలాన్ని స్వాధీనం చేసుకొని కబ్జా తొలగించాలని డిమాండ్ చేశారు. దీనిపై ఆర్డీవో సానుకూలంగా స్పందించి, సంబంధిత రికార్డులను పరిశీలించి, అక్రమంగా ఆక్రమించబడినట్లయితే చట్టప్రకారం తక్షణ చర్యలు తీసుకొని ఆక్రమణ తొలగిస్తామని, ప్రజలకు న్యాయం జరిగేలా పూర్తి స్థాయిలో విచారణ చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు కేసిగాళ్ళ వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తుంపర్తి పరమేష్, బహుజన సమాజ్ పార్టీ నాయకులు సాకే వినయ్ కుమార్, మారుతి నగర్ ఎస్సీ కాలనీ వాసులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## త్యాగమూర్తి శ్రీ పొట్టి శ్రీరాములు ఆశయాలు, కొనసాగించాలి

- జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్
- కలెక్టరేట్లో శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతి ఘనంగా నిర్వహణ



**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి, డిసెంబరు 15:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ కోసం ప్రాణత్యాగం చేసిన త్యాగమూర్తి శ్రీ పొట్టి శ్రీరాములు గారి ఆశయాలు, ఆదర్శాలు ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ అన్నారు.

సోమవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని పిజిఆర్ఎస్ హాలులో నిర్వహించిన శ్రీ పొట్టి శ్రీరాములు గారి వర్ధంతి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్, జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్‌తో కలిసి శ్రీ పొట్టి శ్రీరాములు గారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు.

కలెక్టర్ మాట్లాడుతూ, తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం, ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం శ్రీ పొట్టి శ్రీరాములు గారు చూపిన అచంచల దీక్ష, స్వార్థరహిత త్యాగం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. ఆయన జీవితం ప్రజాసేవకు అంకితమైందని, ప్రజల హక్కుల సాధన కోసం ప్రాణాలను సైతం లెక్కచేయని మహనీయుడని పేర్కొన్నారు. ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు అందరూ శ్రీ పొట్టి శ్రీరాములు గారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రజాసేవలో నిబద్ధత, నిజాయితీ, బాధ్యతతో పనిచేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ప్రజల సమస్యలను సత్వరంగా పరిష్కరించడమే ఆయనకు నిజమైన నివాళి అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొని శ్రీ పొట్టి శ్రీరాములు గారికి ఘనంగా నివాళులు అర్పించారు.

## తిరుచానూరు శ్రీనివాస ఆలయానికి వెండి కాసుల హారం విరాళం



**అంకుశం న్యూస్ తిరుపతి డిసెంబర్ 15:** తిరుచానూరులో టిటిడి ఆధ్వర్యంలోని శ్రీ శ్రీనివాస ఆలయానికి తిరుపతికి చెందిన శ్రీమతి ఎన్. నిత్యశ్రీ దంపతులు సోమవారం ఉదయం స్వామివారికి 24 వెండి కాసుల హారంను బహుకరించారు. ఈ సందర్భంగా 24 వెండి కాసులతో తయారు చేసిన గండ పేరుండంతో పొదిగిన వెండి కాసుల హారాన్ని దాత శ్రీమతి ఎన్ నిత్యశ్రీ తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయ ఏఈవో దేవరాజులుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శ్రావణ్ కుమార్, శ్రీహరి, సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్, టెంపుల్ ఇన్స్పెక్టర్ శ్రీహరి, దాత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.